నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## వైఎస్ఆర్ కడప
సోమవారం 21 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# ఘనంగా సీఎం చంద్రబాబు..
# జన్మదిన వేడుకలు




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ కేకులను కట్ చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. అందులోభాగంగా ఉచిత వైద్య శిబిరాలు, అన్న దానం, రక్తదానం తదితర కార్యక్రమాలు.. భారీ ర్యాలీలు నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కడపలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు), ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి నాయ కత్వంలో వేడుకలు జరిగాయి. కమలాపురం నియోజక వర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి ఆధ్వ ర్యంలో, ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టీడీపీ యువనేత నంద్యాల కొండారెడ్డి, మైదుకూరు లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు జన్మదిన వేడుకలను పండుగలా జరుపుకు న్నారు. పులివెందులలో నియోజక వర్గ ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి), ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జమ్మలమడుగులో టీడీపీ యువనాయకుడు, నియోజక వర్గ ఇంఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి, బద్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చర్జి రితేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. జిల్లాలోని వాడవాడలా ఈ వేడుకలు నిర్వహించేందుకు టీడీపీ నేతలు పోటీ పడ్డారు. వివరాలు లోపలి పేజీల్లో

## అన్నిహంగులతో
## బాలికల విద్యాలయం



### కళాశాల భవనాలకు భూమి పూజ
### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

**వల్లూరు, మేజర్‌న్యూస్:** బాలికలకు మెరుగైన విద్య వసతులు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, ఆదివారం మండల పరిధిలోని వల్లూరులో కస్తూరిబా గాంధీ విద్యాలయం నందు జూనియర్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజున కళాశాల భవనాలకు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు, ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న బాలికలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ల్యాబ్, డార్మెటరీ భవనాల నిర్మాణం చేపడుతున్నామన్నారు, వల్లూరు, పెండ్లిమర్రి విద్యాలయాలకు సమగ్ర సర్వ శిక్ష అభియాన్ నిధుల కింద రూ 2.85 కోట్లతో ఈ భవనాలను నిర్మిస్తున్నామన్నారు, విద్యార్థుల అడ్మిషన్లను బట్టి ఇంకా అవసరమైన భవనాలకు నిధులు మంజూరు ..మిగతా 4పేజీలో

## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు మృతి





**గోపవరం, మేజర్‌న్యూస్ :**

గోపవరం మండలం పిపి కుంట కడప నెల్లూరు సరిహద్దు సమీపంలో రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృతి తెల్లవారుజామునే పెంచలకోనకు ప్రయాణిస్తూ ఘటన జరిగినట్లుగా సమాచారం మృతులు నరసింహ, ఝాన్సీగా గుర్తింపు ఇరువురు ప్రైవేట్ హాస్పిటల్‌లో పని చేస్తున్నట్లుగా సమాచారం. ఘటనా స్థలాన్ని పరిశీలించిన మర్రిపాడు పోలీసులు. మృతుల మృతి పై అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారి కుటుంబీకులు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# వచ్చేసింది..
# డీఎస్సీ

## మొదలైన దరఖాస్తుల స్వీకరణ

- మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల
- జూన్ 6 నుంచి జులై 6 వరకు ఆన్‌లైన్ పరీక్షలు
- ఆ తరువాత వారంలోపే 'కీ' విడుదల
- కడప జిల్లాలో 709 కుపైగా ఖాళీలు

కడప బ్యూరో - మేజర్ న్యూస్

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో భాగంగా మరో కీలక ప్రకటన చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా ఆయన తనయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డీఎస్సీ షెడ్యూలు ప్రకటించారు. ఆదివారం మేనిఫెస్టోలోని కీలక హామీని నెరవేరుస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు మెగాడీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ఫైలుపైనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల ద్వారా మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్నామని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సుమారు 13,192 పోస్టులు, ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్‌తో పాటు 52 ప్రిన్సిపాల్, 273 పీఈటీ, 1718 టీజీటీ పోస్టులను రాష్ట్ర, జోన్ స్థాయి కోటాలో మొత్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నోటిఫికేషన్ విడుదల చేశామని ప్రకటించారు. కడప జిల్లాకు సంబంధించి 709 కుపైగా పోస్టులు భర్తీ కానున్నాయి. వార్త..2పేజీలో..

## దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

8లో

# వచ్చేసింది.. మెగా డీఎస్సీ

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్ :** సుధీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చేసింది. ఆదివారం మంత్రి నారా లోకేష్ 16,347 పోస్టులకు సంబంధించి నోటఫికేషన్ విడుదల చేశారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా మంత్రి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో డీఎస్సీ పూర్తి సమాచారం అందుబాటులో ఉంచారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఉపాధ్యాయ అభ్యర్థులు ఏప్రిల్ 20 నుంచి మే 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 6 నుంచి జులై 6 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. పరీక్షల సిలబస్ తదితర వివరాలను కూడా వెల్లడించారు. ఆన్‌లైన్ ద్వారా పీజుల చెల్లింపు, దరఖాస్తులు స్వీకరించనున్నారు. అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదలవుతుంది. తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది 'కీ' విడుదల కానుంది. ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటిస్తారు. మెగా డీఎస్సీలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088, రాష్ట్ర జోనల్ స్థాయిలో 2,259 పోస్టులున్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపడతారు. బధిర, అంధ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు.

**జిల్లాలో 709పైగా పోస్టులు ఖాళీలు..**

కడప జిల్లాలో 2024 సెప్టెంబర్ 30 నాటికి 705 ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. వీటిలో ఎస్జీటీ (తెలుగు) పోస్టులు 252, ఎస్జీటీ (ఉర్దు) పోస్టులు 45 పోస్టులు ఖాళీలు ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్ కేటగిరికి సంబంధించి 108 పోస్టులు ఉన్నట్లు సమాచారం. స్కూల్ అసిస్టెంట్లో లాంగ్వేజ్–1లో సంస్కృతం, తెలుగు, ఉర్దూ కలిపి 34 పోస్టులు, హిందీ 18, ఇంగ్లీష్ 81, గణితం 44, ఫిజికల్ సైన్స్ 31, బయాలజీ 53, సోషల్ స్టడీస్ 65 (పై నాలుగు సబ్జెక్టులకు సంబం ధించి తెలుగు, ఉర్దూ మీడియం కలిపి) ఖాళీలు ఉన్నాయి. ఫిజికల్ ఎడ్యుకేషన్ 82 ఖాళీలు కలిపి కడప జిల్లాలో మొత్తం 709 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది. బధిర, అంధ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనుండటంతో ఖాళీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**భారీగా ఎదురుచూపులు..**

ఐదేళ్ల తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో ఈసారి పోటీ తీవ్రంగా ఉంది. ఇప్పటికే టెట్ రాసి అర్హత సాధించిన అభ్యర్థులు డీఎస్సీ ప్రకటన కోసం అతృతగా ఎదురు చూశారు. ఈ ఏడాది బీఎడ్, డీఎడ్ పూర్తిచేసిన వారు కూడా టెట్ రాసి డీఎస్సీ రాసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించవచ్చు. తద్వారా అభ్యర్థుల సంఖ్య భారీగా పెరగనుందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. కాగా... రాష్ట్ర విభజన నేపథ్యంలో 2014లో తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు డీఎస్సీ ద్వారా 9,061 పోస్టులు భర్తీ చేశారు. మరో నాలుగేళ్ల తర్వాత ఆయనే 2018 డీఎస్సీ ద్వారా 7,254 పోస్టులు భర్తీ చేశారు. 2019లో ప్రభుత్వం మారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అయిదేళ్లు డీఎస్సీ నిర్వహించలేదు. తిరిగి చంద్రబాబు నేతృత్వంలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రస్తుతం డీఎస్సీ ప్రకటన వెలువడింది. ఈసారి కడప జిల్లాలో 709 పోస్టులకు పైగానే భర్తీకి అవకాశం ఉంది. ఖాళీల సంఖ్యలో కొద్దిగా అటూ, ఇటూ మార్పులున్నా, గతం కంటే ఈసారి ఎక్కువ పోస్టులు భర్తీ చేయనుండడంతో యువత ఉత్సాహంగా ఉంది.

## డివైఎఫ్ఐ పోరాటాల ఫలితంగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగులు కమ్యూనిస్టు పార్టీల ఐక్యంగా అనేక పోరాటాలు చేయడం ద్వారానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల సాధ్యమైందని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనోటిఫికేషన్ కు సంబంధించి భవిష్యత్తులో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు రాష్ట్రంలో 30 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉండగా కేవలం16,347. పోస్టులు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు స్పెషల్ డీఎస్సీ గురించి రాష్ట్ర ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదని వారి విమర్శించారు జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రెగ్యులర్ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు పై రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచించాలని కోరారు పి ఈ టి పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు పరీక్ష గడువు 70 రోజులైనా పెంచాలని కోరారు డివైఎఫ్ఐ పోరాట ఫలితంగా డీఎస్సీ నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రూరల్ పట్టణ కార్యదర్శి బాల గురయ్యా పాల్గొన్నారు.

## మాదిగల చిరకాల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు

అంబకపల్లి మునయ్య, మిద్దె మురళి



**తొండూరు మేజర్‌న్యూస్:** పులివెందుల ఎర్రగుడి పల్లె కాలనీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు  జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తుండూరు మునేయ్య మురళి మాట్లాడుతూ మాదిగలు ఎస్సీ వర్గీకరణ  దాదాపు 30 సంవత్సరాల కళ నెరవేర్చి నందుకు చంద్రబాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాదిగలకు ప్రతి ఒక కొత్త పథకాన్ని కూడా ప్రారంభించింది చంద్రబాబు  డప్పు కళాకారుల పింఛన్లు చర్మ కళాకారుల పింఛన్ ఈ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో వచ్చినవే అని వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ సభ్యులు సిద్దయ్య బ్రహ్మయ్య ఈశ్వరయ్య నరసింహులు నాగభూషణం కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈ నెల 14వ తేదీ నుంచి నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. కాగా ముగింపు సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముం దుగా వారు ప్రజలకు ఎల్.పి.జి.గ్యాస్ వినియోగం గురించి వివరించారు. ఈ సం దర్భంగా డిటి మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలు విజయవంతంగా పూర్త య్యాయని తెలిపారు. అగ్ని ప్రమాదాల విషయంలో మంటలు ఆర్పే సమయంలో ఫైర్ సిబ్బంది జాగ్రత్తగా వుండి ప్రజల ఆస్తి, ప్రాణాలు కాపాడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈస్టర్ పర్వదిన సందర్భంగా దివ్యాంగులకు కోలాప్రసాద్ నిత్యవసరాల వితరణ

### అనాధలు దివ్యాంగుల సేవాతత్పరుడు కోలాప్రసాద్ ప్రభుమార్గదర్శకుడు : పాస్టర్ మృత్యుంజయం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సమస్త మానవాళి పాపప్రక్షాళన కోసం తన శరీరాన్ని శిలువకు అర్పించి, ప్రజలకోసం రక్తాన్ని చిందించి, గుడ్ ఫ్రైడే నాడు ఆ పరలోకాన్ని చేరుకుని, తనఅద్భుతమైన మహిమలతో ఈస్టర్ పర్వదినం రోజు పునరుద్ధానమై, తనను నమ్ముకున్న మానవాళి కోసం తనపవిత్రరక్తాన్ని చిందించి, పాప ప్రక్షాళన గావించిన త్యాగమూర్తి ఆ యేసుక్రీస్తు అని, ఆయన తిరిగి జన్మించిన, క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన ఈస్టర్ పర్వదినంరోజున కోలా ఫౌండేషన్ చైర్మన్ కోలాప్రసాద్ పులివెందుల పట్టణంలోని అవయవాలు లేని దివ్యాంగులకు నిత్యవసర సరుకులు అందజేయడం అభినందించదగ్గ విషయమని, ఆయన సమాజంలోని నిరుపేదలు, అనాధలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర అన్ని వర్గాలకు విస్తృతంగా సేవాకార్యక్రమాలు చేపడుతూ, ఆదేవుని మార్గంలో పయనిస్తూ, పేదజనబంధువుడిగా పేరు తెచ్చుకున్నారని, ఆయన సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, ఆ ప్రభువు అనుగ్రహంతో ఆయన కుటుంబసభ్యులు ఆయురారోగ్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని జీసస్ చారిటీస్ పాస్టర్ మృత్యుంజయం పేర్కొన్నారు. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమంలో దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు, కోలా ఫౌండేషన్ చైర్మన్ కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు 40 వేలరూపాయలకు పైగా విలువచేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా కోలా ప్రసాద్ మాట్లాడుతూ, ఆప్రభువు అనుగ్రహంతో వికలాంగులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, కోలాఫౌండేషన్ సహకారంతో దివ్యాంగులకు కుట్టుశిక్షణ కార్యక్రమాలు, చేతివృత్తులలో నైపుణ్య శిక్షణఇప్పించి ఉపాధి కల్పిస్తామని, చదువుకుంటున్న దివ్యాంగులైన విద్యార్థులకు తమ ఫౌండేషన్ నిత్యం తోడ్పాటును అందిస్తుందని, జీసస్ అనుగ్రహంతో అంబేద్కర్ ఆశీస్సులతో, తాను జీవించి ఉన్నంతకాలం కోలాఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్ మృత్యుంజయం, కోలాప్రసాద్, క్రిస్టియన్ లైన్ అంబేద్కర్ దళితసంఘం నాయకులు  అశోక్ తదితరులను వికలాంగుల సంఘం, కోలాఫౌండేషన్ సభ్యులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం దివ్యాంగులకు సంపూర్ణ ఆరోగ్యం, స్వస్థత చేకూరాలని పాస్టర్ మృత్యుంజయం ఆధ్వర్యంలో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.లి ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, ఫాస్టర్ మృత్యుంజయం, కోలాఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు అశోక్, మాణిక్యరావు, గంగయ్య, మనోహర్, విజయ్ కుమార్, విలియం, డాన్స్ మాస్టర్ మణి, రవి, మేరి, మార్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ రాయల్ పుట్టినరోజు సందర్భంగా షరబత్ పంపిణీ



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారి మఠం  బలిజ కాపు తెలగ అన్నదాన సంఘం నా యకుడు మరియు బద్వేలు కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు దరిమిశెట్టి శ్రీనివాస రాయల్ (అశోక్ రాయల్) జన్మదిన సందర్భంగా బ్రహ్మంగారిమఠం  ఐదు రోడ్ల కూడలి నందు స్థానిక ప్రజలకు,భక్తులకు మజ్జిగ , షారవత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో  కొక్కు రవి రాయల్,అంబిశెట్టి సూర్య రాయల్, ఆకుల శివ, డి రమణయ్య, వీరయ్య , ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ షాది ఖానా కమిటీ చైర్మన్‌ను పరామర్శ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి మాజీ షాది ఖానా కమిటీ చైర్మన్ బి.ఎస్ షేక్షావల్లి తండ్రి మైనార్టీ నేత హాజీ బి.ఎస్ జాఫర్ సాహెబ్ నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి తన స్వగృహానికి వెళ్లి షేక్షావలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని వైఎస్ఆర్సిపి ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొత్తూరు రెడ్డయ్య,మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, అలిరెడ్డిపల్లె రామ క్రిష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో సుదీర్ఘ కాలం బాబు ఉండాలి

**పార్టీ కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు**
**పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిటెక్ రవి**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని బీటెక్ రవి వారి సతీమణి లత, పులివెందుల నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు 75వ జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజా సేవలో సుదీర్ఘ కాలం చంద్రబాబు ఉండాలని తెలుగు రాష్ట్ర పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీటెక్ రవి తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కుంగి పోయి అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై శాంతిభద్రతలు క్షీణించిపోయిన రాష్ట్ర ప్రగతిని పునర్నిర్మించ చేయడం నారా చంద్రబాబు నాయుడు లాంటి దార్శనికునికి మాత్రమే సాధ్యమని, అటువంటి పాలనాదక్షునికి హృదయపూ ర్వక జన్మదిన శుభాకాంక్షలని మరోసారి తెలుపుతూ, నాలుగో పర్యాయం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతమని బీటెక్ రవి కొనియాడుతూ భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, బిజెపి శశిభూషణ్ రెడ్డి, హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ భాష, నల్లగారి భాస్కర్ రెడ్డి, లింగాల మండల నాయకులు సంజీవరెడ్డి, తుగుట్ల మధుసూదన్ రెడ్డి ,సిద్దారెడ్డి, కొరియర్ ప్రసాద్, కాసిం వలి, జగన్, సమ్మద్,ఉమ్మర్, పులివెందుల నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 18వ వార్షిక వేడుకలు



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 18వ వార్షికోత్సవ వేడుకలు ఢిల్లీలోని అతుల్ గ్రోవ రోడ్ నందుగల బిఎంఎస్ ప్రధాన కార్యాలయం నందు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు బి ఎం ఎస్ సర్కిల్ సెక్రెటరీ ఎన్ కే పాల్ పత్రిక ముఖంగా తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో సర్కిల్ సెక్రెటరీ ఎన్ కే పాల్ మాట్లాడుతూ బి ఎం ఎస్ యూనియన్ 100% సర్కిల్ మెంబర్షిప్ అచీవ్మెంట్ సాధిస్తామని తెలియజేశారు. గ్రూప్ 3 ఉద్యోగుల సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడుతామని తెలియజేశారు. ఉద్యోగుల బెనిఫిట్స్ సౌకర్యాలపై కృషి చేస్తామని యూనియన్ నాయకులు తెలియజేశారు. కార్యక్రమం లో అసిస్టెంట్ సర్కిల్ సెక్రెటరీ అజిత్ కుమార్, సర్కిల్ ప్రెసిడెంట్ లలిత్ జి బిఎంఎస్ యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. బి ఎం ఎస్ 18 వ వార్షికోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడానికి వెస్ట్ డివిజన్ యూనియన్ సెక్రటరీ హైదర్ సందాని, ఆర్గనైజర్ సందీప్ ముఖ్య పాత్ర పోషించారని సర్కిల్ సెక్రెటరీ ఎన్‌కే పాల్ కొనియాడారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా బాబును భగవంతుడు ఆశీర్వదించాలి

**హజ్ కమిటీ మెంబర్ షేక్ మహబూబ్ బాషా**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** నిత్య యవ్వనంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఆ భగవంతుడు చంద్రబాబు నాయుడుకు కల్పించాలని హజ్ కమిటీ మెంబర్ షేక్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను 75 కేజీల గల కేకును బీటెక్ రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు తెలుగు తమ్ములు అందరూ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకునేలా భగవంతుడు దీవించాలని, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాబు ఉండటం ప్రజలు చేసుకున్న అదృష్టమని దేశంలోనే పేరెన్నిక గన్న హేమాహేమీలలో ఒకరుగా ప్రసిద్ధి చెందిన బాబు నిత్య యవ్వనంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఆ భగవం తుడు ఆయనకు కల్పించాలని పేర్కొన్నారు. ఈ జన్మదిన వేడుకలలో నల్లగారి భాస్కర్ రెడ్డి గంగాధర్ రెడ్డి, కాశీం వలి, ఉమ్మర్, సమ్మద్, తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్‌తో కుటుంబానికి ఆసరా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆరోగ్యం కోసం డబ్బులను ఖర్చు చేసుకున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆసరాగా ఉంటుందని ఎమ్మెల్సీ సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పేర్కొన్నారు. సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను ఆదివారం వేంపల్లెలోని ఆయా బాధితుల ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిఎంఆర్ఎఫ్‌తో ఎందరో పేద ప్రాణాలను కాపాడుతున్నట్లు చెప్పారు. వేంపల్లెకు చెందిన రామదుగు పుల్లయ్యకు రూ 63 వేలు, కత్తులూరుకు చెందిన లక్కిరెడ్డి నాగతులసి రెడ్డికి రూ.30 వేలు సిఎంఆర్ఎఫ్ కింద డబ్బులు మంజూరు అయినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసాను కల్పిస్తున్నట్లు చెప్పారు. ముందుగా ఆరోగ్యం కోసం ఖర్చు చేసుకున్న బిల్లులతో బాధితులు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తులు చేసుకొంటే సిఎం చంద్రబాబు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆర్థికంగా నష్ట పోకుండా కొంత మేరకు అయిన బాధితులకు ఉపసమనం కలుగుతుందని చెప్పారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. సిఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. చెక్కులు అందుకున్న బాధితులు సిఎం, ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జివి రమణ, డివి సుబ్బారెడ్డి వేంపల్లె పట్టణ కన్వీనర్ రమేష్, వేమిరెడ్డి, ప్రకాష్, బొజ్జ మైసూరా రెడ్డి, సతీష్, భాను కిరణ్, పోతిరెడ్డి శివ, మహేష్ పాల్గొన్నారు.

## వైవీయూలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు




**వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జన్మదినం సంద ర్భంగా కడప యోగివేమన విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వద్ద వై.వి.యు టి.ఎన్ఎస్ఎఫ్. విద్యార్థులతో కలిసి బాణా సంచా పేల్చి, భారీ కేకు కోసి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన టిఎన్ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ 24వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అశోక్ రెడ్డి విద్యార్థుల ఆటవిడుపు కోసం వసతి గృహాలకు క్యారం బోర్డులు బహుకరించారు. అనంతరం టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చి 75 సంవ త్సరాల వయసులో కూడా నవ యువకుడిలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిరంతరం కష్ట పడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అలు పెరగని అవిశ్రాంత శ్రామిక కృషీవలుడు సీఎం చంద్రబాబు అన్నారు. తన విజనరీ తో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు దూసుకెళ్తుందన్నారు.గత 7 సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న నిరుద్యోగులకు 16,347 పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి తీపి కబురు అందించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గారికి యోగి వేమన వర్సిటీ విద్యార్థులు తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అంకాలమ్మ తిరునాల

**సాంప్రదాయ బద్ధంగా కుంకుమ బండి ప్రదర్శన**



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరులో అంకాలమ్మ తల్లి తిరునాల అత్యంత వైభవంగా నిర్వహించారు వాటిలో భాగంగా నాగయ్య పల్లె నుండి కుంకుమ బండి ప్రదర్శన శోభాయమా నంగా కన్నుల కనువిందుగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద యస్తమాన అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహ కులు మాట్లాడుతూ ప్రతి ఏటా అంకాలమ్మ గూడూరులో జరిగే తిరుణాలకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి ప్రతి ఇంటి నుండి కుంకుమ బండి అలం కరణకు చీరలతో అలంకరిస్తారు. ఆ అమ్మవారికి ప్రతి ఇంటి నుండి చీరలు తీసుకువచ్చి ముస్తాబు చేయడం ఆనవాయితీగా చేయడం జరుగుతుందన్నారు. ఈ యొక్క కుంకుమ బండిని ఎంతో భక్తి శ్రద్ధలతో మేల వాయిద్యాలతో చెక్కభజన కోలాటాలతో సాయంకాలం వరకు ఈ ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ కాలేజీలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇంటర్న్ షిప్‌లో భాగంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కళాశాల పశువుల ఫాంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో బండలు, రాళ్లు, ఎండిపోయిన చెట్ల కొమ్మలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. అనంతరం విద్యార్థులు ఫార్మా కంపెనీ ప్రతినిధులతో పశు ఔషధాల గురించి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఇందిర, డాక్టర్ జ్యోతి, అధ్యాపకులు డాక్టర్ రేవతి, డాక్టర్ సమీరున్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం

**ఘనంగా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకలు**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి, అనంతరం 75 టెంకాయలు కొట్టారు.ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న లాడ్జి ఆవరణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కల్వకూరి రమణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెనరాయుడు, నడిపి వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, కల్లూరి కృష్ణారెడ్డి, చిన్న వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని అలాగే రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలంటే చంద్రబాబునాయుడు మరిన్ని సం వత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నారు. 75 వ సంతాలు నిండిన నేటికీ యువకుడివలె రాష్ట్ర ప్రజల బాగోగులు అనుక్షణం ఆలోచిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతున్న చంద్రబాబునాయుడు మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలు అందించాలని ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కరిముల్లా, అన్వర్, పాపయ్య, నాయబ్, కేశవ, కిరణ్, మురళి, నాగేంద్ర, ఖాజా, శ్యామ్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మ సన్నిధిలో బీటెక్ రవి

### ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా పల్లెల్లో సిఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బయ్యమ్మగారి పల్లి,గొంది చిలేకాం పల్లి, బురుజుపల్లి, దేవరగుట్ట పల్లి నాగుల గుట్ట పల్లి, బాల తిమ్మయ్య గారి పల్లెలో టీడీపి శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో మండల ఇంచార్జీ తాళ్లపల్లె మహేశ్వర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు చంద్రబాబు నాయుడుకు మంచి ఆరోగ్యం ఇవ్వాలని దేవుని ప్రార్థించారు.అనంతరం పులివెందుల టీడిపి ఇంచార్జీ మారెడ్డీ రవీంద్రనాథ్ రెడ్డి చిలేకమ్ పల్లి లో మావుళ్ళమ్మ తల్లిని దర్శించుకున్నారు. టీడిపి కార్యకర్తలు గంగారాపు రవీంద్రారెడ్డి, సిపి సుబ్బారెడ్డి, జి.ప్రసాద్‌రెడ్డి, జి.రమణా రెడ్డి, శిద్దారెడ్డిలు ఏర్పాటు చేసిన విందు భోజనంలో పాల్గొన్నారు. ఆయన వెంట పెద్ద ఎత్తున టీడిపి కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో కదిలిన భక్తులు

### ప్రారంభమైన తిరుమల మహాపాదయాత్ర



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఏడుకొండలవాడ వెంకటరమణ గోవిందా అంటూ భక్తులు మండల కేంద్రమైన రాజుపాళెంనుంచి ఆదివారం ఉదయం తిరుమలకు మహాపాదయాత్రగా తరలి వెళ్లారు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామిని భజన సంకీర్తనలతో కీర్తిస్తూ ముందుకు కదిలారు గత ఆరు ఏళ్ళుగా కాలినడకన భక్తులు ఇక్కడి నుంచి తిరుమల కు వెళ్తున్నారు ఏడోవసారి తిరుమల మహా పాదయాత్ర ప్రారంభమైంది చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తిరుమలమహా పాదయాత్ర బృందం వెంబడి కలిసి వెళ్లారు వీరి వెంట ఒక టాక్టర్‌లో భక్తుల లగేజీ మరో ట్రాక్టర్‌లో అల్పాహారం భోజనానికి సంబంధించిన సరుకులు తీసుకుని వెళ్లారు దాతల సహకారంతో పాదయాత్రకు కావలసిన అన్ని ఏర్పాట్లను చేశారు పాదయాత్ర కమిటీ సభ్యులు బూతురు వెంకట జయరామిరెడ్డి పాదయాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మండల ప్రజలకు ఉండాలన్నారు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పాడి పంటలతో రైతులు ఆనందంగా జీవించాలని ప్రతి ఏటా తిరుమలకుమహా పాదయాత్రగా భక్తులతో కలిసి బయలుదేరివెళుతున్నామన్నారు గ్రామాల వెంబడి సాగే ఈ పాదయాత్ర ప్రజల్లో ఆధ్యాత్మికత భక్తి భావం పెంచే విధంగా ఉంటుందన్నారు తిరుమల మహా పాదయాత్ర బృందానికి పెద్ద ఎత్తున రాజుపాళెం ప్రజలు పాల్గొని స్వాగతం పలికారు.

## కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి కార్యాలయం నందు ఆదివారం మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామిశెట్టి బాబు, మల్లెల హర్ష తేజా రెడ్డి, మల్లెల లక్ష్మి ప్రసన్న, అడ్వేకెట్ గురప్ప, మాజీ సర్పంచ్ అల్లా బకష్, కాకుమని అనంద్, వెలవలి పద్మనాభ రెడ్డి, ఈదుల జగన్ మోహన్ రెడ్డి, జిల్లెల వెంకటేష్, సిద్దయ్య, తెలుగుదేశంపార్టీ కుటుంబసభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 75 కేజీల కేక్ కట్ చేసి నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 సంవత్సరాల వయసులో కూడా నవ యువకుడిలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిరంతరం కష్ట పడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అవుతుందనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇవ్వడం జరిగింది. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, వరదరాజుల రెడ్డి అభిమానులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈస్టర్ సందర్భంగా ఆదివారం రామేశ్వరంలో ఉన్న సిఎస్ఐ చర్చి నందు డివిజనల్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ ఎం. జాకబ్ ఫ్రాంక్ ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ప్రత్యేక ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు పాపం చేశారని ఆ పాపల కొరకు ఆయన శుక్రవారం శిలువ మోసి శనివారం చనిపోయి ఆదివారం పునరుద్ధానం అయ్యాడని ఆయన ఉద్భవించారు ఈస్టర్ అనగా పునరుద్దానమని. ఆయన అన్నారు ఈ ప్రత్యేక ఆరాధనలో ప్రత్యేక పాటలు పాడు ఏసుక్రీస్తు స్తుతించారు. ఈ ప్రత్యేక ఆరాధనకు సంఘము సంఘ పెద్దల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు




**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 సం.. పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సుపరిపాలన అందించాలంటే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనే కొనియాడారు ఇలాగే తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పట్టాభి రెడ్డి ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్న రంగారెడ్డి మన్నెం మల్లికార్జున రెడ్డి బుస్కు శ్రవణ్ కుమార్ రెడ్డి సలీం పులిహార కృష్ణారెడ్డి రోసి రెడ్డి చెన్నారెడ్డి పల్లె శేఖర్ రెడ్డి కొండ లక్ష్మిరెడ్డి సిద్ధ మూర్తి పల్లె తిరుపాలరెడ్డి బత్తుల భద్రయ్య కర్ణవారిపల్లె ప్రభాకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలు ను కోల్పోయిన కార్యకర్తను పరామర్శించిన వైకాపా నాయకులు

### మానవత్వం చాటుకున్న సర్పంచ్‌లు చిత్తా రవిప్రకాష్ రెడ్డి, రఘునాథ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని పులివీడు గ్రామంలో ఇటీవల ప్రమాదానికి గురై కాలును కోల్పోయిన బాదుల్లా కుటుంబాన్ని ఆదివారం వైకాపా నాయకులు పరామర్శించడం జరిగింది. బతుకుతెరువు కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తూ వ్యాపార నిమ్మితం వెళ్లి వాహన ప్రమాదానికి గురైన పోరుమామిళ్ల గిరి నగర్‌కు చెందిన జల్లి వెంకటస్వామితో పాటు పులివీడుకు చెందిన ఖాజావల్లి మరణించడం జరిగింది. అలాగే వీరితో పాటు బాదుల్లా ప్రమాదం వలన కాలును కోల్పోయి మంచానికి పరిమితమయ్యారు. చనిపోయిన ఖాజావలి చెల్లెలు వికలాంగురాలై చిన్నపిల్లలతో కుటుంబం ఇబ్బంది పడడం గమనించిన రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , బద్వేల్ వైఎస్ఆర్సిపి యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి లు స్పందించి రెండు కుటుంబాలకు ప్రతినెల నిత్యవసర దినుసులను తమ ఫౌండేషన్ ద్వారా అందజేస్తామని తెలియజేశారు. అలాగే పులివీడు సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి రెండు బాధిత కుటుంబాలకు చెరి రూ.5000 ను అందజేశారు. అలాగే పిల్లల విద్యల కోసం చేతనైన సహాయం చేస్తానని వారికి ధైర్యము భరోసా అందజేశారు. ఎంతో నిబద్ధత కలిగిన వైసిపి కార్యకర్తలను పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి భాష, వెంకట రెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నిహంగులతో బాలికల విద్యాలయం

(మొదటి పేజీ తరువాయి)



చేయిస్తామన్నారు, భవనాల భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కస్తూరిబా గాంధీ విద్యార్థినిలు ఘన స్వాగతం పలికారు, ఎంఈఓలు లీలమ్మ, విజయ రెడ్డి, ప్రిన్సిపల్ నసీం మున్నిష, కాంట్రాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, సుధా మదన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

### ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

మండల పరిధిలోని వల్లూరులో టిడిపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొని కేకు కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారథ్యంలో శాసనసభకు ఎన్నికై ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబానికి ఎప్పటికీ విధేయులుగా ఉంటామన్నారు, రాష్ట్ర అభివృద్ధి ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు, ఆయన సారథ్యంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జి ఇంది రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకటసుబ్బయ్య, ఓబుల్ రెడ్డి తాడిగొట్ల రాఘవరెడ్డి, నాగ సుబ్బారెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఇసుకపల్లి చిలుమూరు వెంకటసుబ్బారెడ్డి, ఆంజనేయులు (అంజి), కొప్పుల చిట్టిబాబు, మద్దూరి సురేష్, సుమన్, రాజేష్, చిన్నోడు, సుబ్బారెడ్డి, చీమల అంకిరెడ్డి, సదాశివరెడ్డి, రమణారెడ్డి, మాధవరెడ్డి, పెంచల్ రెడ్డి, వేద టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ విషయంలో వైసీపీది ద్వంద వైఖరి

## ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల తెలుగుదేశం కార్యాలయంలో రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషతో కలిసి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో వైసీపీ రాదంతం చేస్తుంది లోకసభలో వ్యతిరేకంగా రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేసింది వైసిపినే ముస్లింలును నమ్మించి మోసం చేసింది. మేము ఎన్ డిఏ కూటమిలో ఉన్నాం కాబట్టే మేము వక్ఫ్ బోర్డు ఆస్తులకు అనుకూలంగా ఓటు వేయడం జరిగింది వైసీపీ లాగా మేము ద్వంద వైఖరి అవలంబించ లేదు మేము ఒకే దాని మీద నిలబడినాము. వక్ఫ్ బోర్డు ఆస్తులు విషయంలో మా ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వంను కోరాడు కేంద్ర ప్రభుత్వం కూడా మేము చెప్పిన సవరణలకు ఆమోదం తెలిపింది. వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లిం సోదరులు అధైర్య పడొద్దు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండానే సవరణలు చేసింది. పులివెందులలో ముస్లింలకు వైసీపీ చేసింది శూన్యం 40 ఏళ్ల నుంచి పులివెందులలో మీకు అండగా ఉన్న కూడా వాళ్ళకు వైస్ ఫ్యామిలీ చేసింది శూన్యం. ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలను కూడా మా కూటమి ప్రభుత్వం పరిష్కారం చేసి పులివెందుల ముస్లిం సోదరులకు అండగా నిలిచింది. ఈద్గా భూములను సర్వే చేసి ముస్లిం సోదరులకె ఇవ్వడం జరిగింది ఇది మాకు ముస్లిం సోదరుల మీద ఉన్న చిత్తశుద్ధి. కరోనలో పులివెందుల వైసీపీ మైనార్టీ నాయకుడు రసూల్ తమ్ముడు ఇస్మాయిల్ చనిపోతే కూడా చూడటానికి కూడా పోలేదు వైస్ ఫ్యామిలీ వాళ్ళు మీకోసం అంత చేస్తే కనీసం చనిపోతే చూడటానికి కూడా పోలేదు మాకు వాళ్లు ఓట్లు వేయకున్న కూడా కరోనలో ధైర్యంగా రసూల్ తమ్ముడు ఇస్మాయిల్ చనిపోతే చూడటానికి వెళ్ళడం జరిగింది. అది మాకు ఉన్న నిబద్ధత .వైసీపీ డ్రామాలు ఆపితే బాగుంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష, ఖాసీం, పులివెందుల టీడీపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి కూపాన్ని తొలగించండి

## టిడిపి మండల పరిశీలకుడిని చుట్టు ముట్టిన మహిళాలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లెలోని శ్రీరాంనగర్ ప్రాంతంలోని కాలేజీ రోడ్డులో ఉన్న మురికి కూపాన్ని తొలగించాలని అ ప్రాంత మహిళలు టిడిపి నేతలను కోరారు. ఆదివారం టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, తుంగభద్ర హైలైవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డిలు శ్రీరాంనగర్ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. ఈ నేపథ్యంలో కాలేజీ రోడ్డులోని గంగమ్మ గుడి సమీపంలో ఉన్న మహిళలు మా కుమ్మడిగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డిలను చుట్టు ముట్టి మురికి సమస్యను వారి దృష్టికి తెచ్చారు. గత 3 నెలల నుండి రోడ్డుపై మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగి పోవడంతో పాటు వ్యాధులు సోకుతున్నట్లు మహిళాలు వాపోయారు. పారిశుధ్య పనులు చేయక పోవడంతో మురికి అంతా రోడ్డుపై నిల్వడంతో అ రహదారి వెళ్ళే వారు కూడ చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తహశీల్దార్, ఎంపిడిఓ, గ్రామ సచివాలయాలకు వెళ్లే రహదారి అని అలాంటి రహదారిపై మురికి నీరు నిల్వ ఉన్న అధికారులు కూడ పట్టించుకోవడం లేదని పిర్యాదు చేశారు. దుర్వాసన కూడ వెదజల్లుతుండడంతో రాత్రి సమయంలో కూడ ఇంట్లో నిద్ర పోలేక పోతున్నట్లు మహిళాలు చెప్పారు. కాబట్టి మురికి తొలగించి తమ ఇబ్బందులను తొలగించాలని కోరారు. దీంతో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లోగా రోడ్డుపై మురుగునీరు నిల్వ లేకుండా చేయిస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ అధికారులు కూడ కాలేజీ రోడ్డులోని గంగమ్మ గుడి సమీపంలో నిల్వ ఉన్న మురుగు నీటిని పరిశీలించాలని కోరారు. వేసవిలో త్రాగు నీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టుతున్నట్లు తెలిపారు. ప్రజలు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కూడ ఆయా ప్రాంతాల్లో బోర్లు వేస్తున్నట్లు చెప్పారు. ఈయన వెంట టిడిపి నేత వేమా కుమార్, ఈశ్వరయ్య, మహమ్మద్, డక్కా రమేష్ పాల్గొన్నారు.

# దువ్వూరు మండలంలో భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల వ్యాప్తంగా క్రైస్తవులు చర్చిల యందు ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులంతా మహదానందంతో, భక్తిపారవశ్యంతో ఈస్టర్ పండుగను జరుపుకొంటున్నారు. పునరుజ్జీవానికి గుర్తు, మరణం పై యేసుక్రీస్తు సాధించిన విజయానికి ప్రతీక 'ఈస్టర్' అని దువ్వూరు సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవ టి. అర్నిష్ రాజ్ అన్నారు. శుభ శుక్రవారం రోజున యెరూషలేము లోని కల్వరికొండ పై యేసు తన ప్రాణాన్ని సకలలోక పాపపరిహారార్థమై అర్పించారు. ప్రభువైన యేసుక్రీస్తు మరణించి మూడవ రోజున ఆదివారం మరణాన్ని జయించి తిరిగి లేచాడు. బైబిల్ గ్రంథాన్ని పరిశీలిస్తే యేసుక్రీస్తు పునరుత్థానం చెందిన రోజు సమాధి ముందున్న రాయి తొలగించబడింది. రాయి తొలగించబడకుండా క్రీస్తు బయటికి రాలేడా? అనే ప్రశ్న కొందరికి ఉండవచ్చు. రాయి ఉన్న యేసు బయటకు రాగలడు. ఎందుకంటే అయన సర్వశక్తిమంతుడు గనుక పీటర్ మారల్ అనే దైవజనుడు ఈ విషయాన్ని గూర్చి ఓ చక్కని వ్యాఖ్యానం చేసాడు. ఆయన బయటకు రావడానికి అక్కడ ఉన్న రాయి దొర్లించబడలేదు గాని, మనము ఆయన సమాధిలోనికి వెళ్లి చూడ్డానికి ఆ రాయి పక్కకు తొలగించబడింది. నేటికి యెరూషలేము లోని క్రీస్తు సమాధి తెరువబడి ఉంటుంది. ఎవరైనా అక్కడికి వెళ్ళవచ్చు. సమాధి లోపల ఒక దివ్యమైన సందేశం ఉంటుంది. "అయన ఇక్కడ లేడు. తాను చెప్పినట్లు లేచి యున్నాడు" మత్తయి 28:6 యేసుప్రభువు ఖాళీసమాధి క్రైస్తవుల విశ్వాసానికి ఒక బలమైన పునాది. సమాధిని జయించి తిరిగి లేచాడు కాబట్టి ఈనాడు అనేకులు క్రీస్తును ప్రభువుగా విశ్వసిస్తున్నారు. మరణాన్ని జయించి తిరిగి లేవడం ద్వారా ఆయనలోని దైవత్వం మానవాళికి ప్రత్యక్షబడింది. మండలంలోని వివిధ గ్రామాలలో చర్చిల యందు ఆరాధనలో మొదట ప్రోసెషన్ క్రాస్ వెంట గురువులు, భక్తులు పాటలు పాడుకొంటూ గుడి ప్రదక్షిణ చేశారు. ప్రసంగం తర్వాత భక్తులకు ఆయా చర్చిల పాస్టర్లు సామూహిక ప్రార్ధనలు చేశారు.

# దేశం మేలు కోసమే వక్ఫ్ చట్టం సవరణ : బీజేపీ నేతలు

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** దేశం మేలు కోసమే ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకములు ప్రవేశ పెట్టడం జరిగిందని ఇందులో భాగంగా అందరి అభివృద్ధి కోసం వివాదాస్పదమైన వక్ఫ్ భూముల చట్టం సవరణ చేయడం జరిగిందని బిజెపి రాష్ట్ర నాయకులు మాదినేని రామసుబ్బయ్య,మండల నాయకులు రెడ్డి ప్రసాద్,గాడి భాస్కర్,బిజెపి మహిళ నాయకులు పి.సరోజమ్మ లు పేర్కొన్నారు. చెన్నూరులో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ వక్ఫ్ చట్టం కింద గ్రామాలకు గ్రామాలు ఉండటం జరుగుతున్నదన్నారు. తమిళనా డు రాష్ట్రంలో 1500 సంవత్సరాల క్రితం నాటి దేవాలయంతో పాటు గ్రామం మొత్తం వక్ఫ్ చట్టం కింద ఉండడం జరిగిందని తెలిపారు. కానీ వక్ఫ్ చట్టం ఉండడంతో హైకోర్టుకు పోయినప్పటికీ ఏమి చేయాలని పరిస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ఓట్లతో అధికారంలో ఉండటానికి ఎంతకైనా తెగించి వారికి వత్తాసు పాడుతూ ఉన్నదని తెలిపారు. ఆ పాపం వలన హిందూ దేశంలో హిందువులు మెజారిటీ అయినను అణిచివేయడం జరిగిందని తెలిపారు. శనివారం చెన్నూరు కమ్యూనిస్టు నాయకుడు రవిశంకర్ రెడ్డి మాట్లాడిన భాష సిగ్గుచేటు విషయము అని అన్నారు. అలాగే మరికొందరు చెన్నూరు ముస్లిములు ప్రధాని నరేంద్ర మోడీని కించపరిచే మాట్లాడడం సరైనది కాదన్నారు. చెన్నూరు ఒకపక్క వెంకటేశ్వర స్వామి మరోపక్క శివాలయము పూర్వం నుండి ఉన్నాయని మధ్యలో కోనేరు పూడ్చి మసీదు విస్తరించిన విషయము తెలుసుకొని మాట్లాడాలన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరికే సాధ్యం

## 75వ ఘనంగా జన్మదిన వేడుకలు..ఆర్యవైశ్య సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకట సుబ్బయ్య





**బద్వేల్ మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వేంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదినోత్సవం సందర్భంగా బద్వేలు వాసవి కాంప్లెక్స్ నందు భారీ కేక్ కటింగ్ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. . పట్టణ పరిసరప్రాంతాలకు చెందిన పలువురు ఆర్యవైశ్యప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కటింగ్ అనంతం పరిటాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మాత్రమే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. యువత ఉద్యోగాల కోసం ప్రముఖ కంపెనీలను ఆంధ్రప్రదేశ్ కి రప్పిస్తున్న ఘనత చంద్రబాబు గారిదే అని ఆయన కొనియాడారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆర్యవైశ్య కుటుంబాలను అందుకునే అవకాశం తనకు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. వాసవీ మాత అనుగ్రహముతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆర్యవైశ్యులందరమూ ప్రార్థిస్తున్నామని చెప్పారు. అనంతరం ఆర్యవైశ్య ప్రముఖులు నడుమ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం సెక్రెటరీ కొలిశెట్టి నాగరాజా వర్తక సంఘం కమిటీ మెంబర్లు సముద్రాల పుల్లయ్య చాటకొండు వెంకటసుబ్బయ్యదుద్యాలసత్యనారాయణ యువజన సంఘం సభ్యులు చిందుకూరి శివ భూపాలం రాఘవ గ్రంధి నాగార్జున. మురళి సుదర్శన్ చెప్పాలా తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేకను పంపిణీ చేశారు.

# బైక్ ప్రమాదంలో యువకుడు మృతి





**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండల పరి ధిలోని ముత్తుకూరు గ్రామానికి చెందిన మల్లి నరసింహ (21) శనివారం అతడు పెంచల కోనకు దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ ఆదివారం ఉదయం తెల్లవారుజామున గోపవరం మండలం పిపి కుంట నెల్లూరు సరిహద్దు సమీపంలో బైక్ ప్రమాదం జరగడంతో అక్కడికక్కడ మృతి చెందాడు అతని వెంట ఒక మహిళ వెళ్లడంతో ఆమె కూడా మృతి చెందింది ఆమె పేరు ఝాన్సీ అని ఇరువురు బద్వేల్ లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో పని చేస్తున్నట్లు సమాచారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన అనంతరం మృతదేహాలను బద్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు నరసింహ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వివాహ వేడుకలుకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే



గోపవరం, మేజర్‌న్యూస్ : గోపవరం మండలం వల్లెరవారిపల్లె గ్రామ వాస్తవ్యులు మందల రాధయ్య యాదవ్ గారు, గుర్రమ్మ గార్ల ప్రథమ పుత్రుడు కృష్ణ మోహన్ యాదవ్ గారి వివాహ వేడుకలకు విచ్చేసి ఆదివారం నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మలు వారితోపాటు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, అట్లూరు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధి లోని ఎస్సి కాలనీలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికి ఒకరు స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఎస్సీ కాలనీలో నిర్వహించడం ఆ కార్యక్రమాలకు తాను హాజరు కావడం సంతోషాన్ని కలిగిస్తోందని, దేశంలోనే ఎస్సీ వర్గీకరణ చేసిన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని తెలిపారు. చంద్రబాబు నాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో దీవించాలని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబా ఫక్రుద్దీన్ అక్రమ షాకీర్ బాలుడు కిరణ్ నాగరాజు, ఎం నరసింహులు, ఆకాష్, జగన్, నరసింహ, ఉదయ్, ప్రసాద్, యూ.ఓబులేష్, ఓబుళమ్మ , దేవీ, భవాని , నాగేశ్వరీ , లక్ష్మి దేవి,వి.లక్ష్మి దేవి యూ. సోప్నా బాలనరసింహ ,పి బేబీ, మస్తాన్ అమ్మ ,వి.స్వాతి, పి.ఆదిలక్ష్మి, కె.మరో జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ నేత చంద్రబాబు

### పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించిన టీడీపీ నగర అధ్యక్షుడు శివకొండా రెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రపంచం గర్వించదగ్గ నేత నారా చంద్రబాబు నాయుడు అని టీడీపీ నగర అధ్యక్షులు శివకొండారెడ్డి పేర్కొన్నారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం అప్సర కూడలిలోని వినాయక స్వామి ఆలయంలో చంద్రబాబు పేరిట గణనాధునికి ప్రత్యేక పూజలు అర్చకునిచే నిర్వహింపజేసి, స్వామివారికి కాయ, కర్పూరాలు సమర్పించి చంద్రబాబును చల్లంగా చూడాలని స్వామివారిని నాయకులు, కార్యకర్తలు వేడుకున్నారు. అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, శివకొండ రెడ్డి, రవి శంకర్ రెడ్డిలు పేదలకు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

**కలసపాడు, మేజర్‌న్యూస్ :** వై.ఎస్.ఆర్.కడప జిల్లా లోని కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న చారిత్రాత్మకమైన ఎస్పీజి పరిశుద్ధ. పేతురుబీ పరిశుద్ధ. పౌలు పట్టణ దేవాలయంలో ఈస్టర్ ఆరాధన దేవునికి మహిమకరంగా జరిగింది. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులంతా మహదానందంతో, భక్తి పారవశ్యంతో ఈస్టర్ పండుగను జరుపుకొంటున్నారు. పునరుజ్జీవానికి గుర్తు, మరణం పై యేసుక్రీస్తు సాధించిన విజయానికి ప్రతీక ‘ఈస్టర్’ అని రెవరెండ్ మద్దెల ఆనంద్ బాబు అన్నారు. శుభ శుక్రవారం రోజున యెరూషలేములోని కల్వరికొండ పై యేసు తన ప్రాణాన్ని సకలలోక పాపపరిహారార్థమై అర్పించారు. ప్రభువైన యేసుక్రీస్తు మరణించి మూడవ రోజున మరణాన్ని జయించి తిరిగి లేచాడు.బైబిల్ గ్రంథాన్ని పరిశీలిస్తే యేసుక్రీస్తు పునరుత్థానం చెందిన రోజు సమాధి ముందున్న రాయి తొలగించబడింది. రాయి తొలగించబడకుండా క్రీస్తు బయటికి రాలేడా? అనే ప్రశ్న కొందరికి ఉండవచ్చు.రాయి ఉన్న యేసు బయటకు రాగలడు.ఎందుకంటే అయన సర్వశక్తిమంతుడు గనుక పీటర్ మారల్ అనే దైవజనుడు ఈ విషయాన్ని గూర్చి ఓ చక్కని వ్యాఖ్యానం చేసాడు. ఆయన బయటకు రావడానికి అక్కడ ఉన్న రాయి దొర్లించబడలేదు గాని,మనము ఆయన సమాధిలోనికి వెళ్లి చూడ్డానికి ఆ రాయి పక్కకు తొలగించబడింది. నేటికి యెరూషలేము లోని క్రీస్తు సమాధి తెరువబడి ఉంటుంది. ఎవరైనా అక్కడికి వెళ్ళవచ్చు.సమాధి లోపల ఒక దివ్యమైన సందేశం ఉంటుంది.”అయన ఇక్కడ లేడు.తాను చెప్పినట్లు లేచి యున్నాడు”మత్తయి 28:6 యేసుప్రభువు ఖాళీసమాధి క్రైస్తవుల విశ్వాసానికి ఒక బలమైన పునాది. సమాధిని జయించి తిరిగి లేచాడు కాబట్టి ఈనాడు అనేకులు క్రీస్తును ప్రభువుగా విశ్వసిస్తున్నారు. మరణాన్ని జయించి తిరిగి లేవడం ద్వారా ఆయనలోని దైవత్వం మానవాళికి ప్రత్యక్షబడింది.ఆరాధనలో మొదట ప్రోసెషన్ క్రాస్ వెంట



గురువులు, భక్తులు పాటలు పాడుకొంటూ గుడి ప్రదక్షిణ చేశారు. ప్రసంగం తర్వాత భక్తులకు రెవరెండ్.ఆనంద్ బాబు ,రెవరెండ్.ఆశిష్ గాబ్రియేల్ బాబు సామాహిక ప్రార్ధనలు చేశారు.ఆదివారం తెల్లవారుజామున స్త్రీల మైత్రి సభ్యులు దేవాలయం లోని పరిశుద్ధ స్థలంలో సిలువను,పరిశుద్ధ బల్ల ప్రాంతంలో పూలతో అలంకరించి, సుగంధ ద్రవ్యాలను చల్లారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చారు. ఈ కార్యక్రమంలో రెవ ఆనంద్ బాబు,రెవ ఆశిష్ గాబ్రియేల్,బేబీ సరోజ, శ్రీనివాస్ పాల్,రవి క్రీస్తుదారి,రత్న సుభాషిని,మోజెస్, సాల్మన్, రవి, సరళ సలోమి, కీర్తి, అరుణ, సంధ్య, యేసుదాస్, స్వామి పాదం, డేవిడ్, వరదరాజు, ప్రసన్న, కమలాకర్, జాకబ్, స్టీఫెన్, రత్నరాజు, రవి సుధాకర్, సంగీతరావు, జె.ప్రవీణ్, యెషయా, ప్రవీణ్, ప్రభు, లూక్, అరుణ్, క్రిస్టఫర్, రిచర్డ్స్, నిర్మల దయానిధి, విజయ జ్యోతి, వసంత, భాగ్యలక్ష్మి, సలోమి,మేరి, జసింత, కళావతి, కాంతి, శ్యామల, రాణేమ్మ,సారమ్మ సంఘ సభ్యులు,యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా పెద్ద మసీదు నందు ప్రత్యేక ప్రార్ధనలు



**బద్వేల్ టౌన్, మెజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు నందు ఉన్న ఫాతిమా పెద్ద మసీదు నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగాముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన దువ్వ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జహంగీర్ భాష షేక్ మహబూబ్ బాషా సిమెంట్ షరీఫ్ జిలాని తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు ముస్లిం మైనారిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం పురస్కరించుకొని బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి రితేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో పాటు పలువురు నాయకుల ఆధ్వర్యంలో పలువురికి అల్పాహారం, మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి రితేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మలు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో చంద్రబాబు నాయకుడికే సాధ్యమన్నారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి ప్రముఖ న్యాయవాది పివీఎన్ ప్రసాద్ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వైభవంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

### పులివెందులలో టిడిపి కార్యకర్తల సంబరాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి నివాసంలో భూమిరెడ్డి ఉమాదేవి, తెలుగు తమ్ముళ్లతో మరియు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూమి రెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించేలా భగవంతుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుడు ఆశీర్వదించాలని మరోసారి చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి వి. రమణ, రమేష్ రెడ్డి, వేమీరెడ్డి, బొజ్జ మైసూరా రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చాలమా రెడ్డి, రమణ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, శివ రెడ్డి, మల్లెల శ్రీను, మహేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమం



**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలో పాత పోస్ట్ ఆఫీస్ విధి లో స్వయంభుగా వెలిసిన శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వార్ల దేవస్థానం పునః నిర్మాణం కార్యక్రమం లో ఈరోజు దేవాలయ శంకు స్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారి ప్రదీప్ శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ రోసరీ ఇంగ్లీష్ మీడియం గుర్తింపు రద్దు చేయాలి

### విద్యార్థిని చితకబాదిన కరస్పాండెంట్ పై కేసు నమోదు చేయాలి



**కడప, మేజర్‌న్యూస్ :** హెూలీ రోసరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ పై పాశ్వవికంగా చితకబాదిన కరస్పాండెంట్ పై కేసు నమోదు చేయాలి, ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి ఏదైనా తప్పు చేసి ఉంటే వారి తల్లిదండ్రులను పిలిపించి చెప్పాలని విచక్షణారహిత్యంగా విద్యార్థి వీపుపై కొరడా జులుం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఫ్యాన్ విరిగితే ఆ ఖర్చు తల్లిదండ్రులతో మాట్లాడి రాబట్టుకోవాలని, అది చేయకుండా విద్యార్థిని చితకబాదడం సబబా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే బద్వేలు పట్టణంలో ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయి నిన్నటి దినమున పోరుమామిళ్ల పట్టణంలో కూడా పునరావృతం అయిందంటే జిల్లాలో విద్యాశాఖ అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారదానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు తక్షణమే డీఈఓ, ఆర్‌జెడిలు ఈ ఘటనపై విచారణ జరపాలని విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సందడి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సందడిగా పూర్వ విద్యార్థుల అల్యూమిని సమ్మేళనం పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నందు 19, 20వ తేదీలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని సెలెస్టియా "2కె25" పేరిట ఈసీఈ డిపార్ట్మెంట్ నందు ఘనంగా జరుపుకున్నారు. ఈ సమ్మేళనానికి కళాశాలలో చదివి వివిధ సంస్థలలో పనిచేస్తున్న సుమారు 80 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను, పరిచయాలను పునరుద్ధరించుకోవడానికి పూర్వ విద్యార్థుల అల్యూమిని ఒక చక్కటి వేదిక. ప్రస్తుతం చదువుతున్న వారికి సలహాలు,సూచనలు ఇస్తూ ఉన్నత స్థాయికి ఎదగడానికి తోడ్పాటు అందించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. శేష మహేశ్వరమ్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థుల మధ్య సంబంధాలను బలపరచడంలో, విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పడుటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినందుకు సంతోషంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా ఈసీఈ డిపార్ట్మెంట్ హెచ్. ఓ.డి షేక్ తాజ్ మహబూబ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు కళాశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. అనంతరం ప్రస్తుత విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వినయ్ కుమార్ సైబర్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్, సీనియర్ మేనేజర్ హైదరాబాద్ బిబాలకృష్ణ ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్ సర్వీస్, యూపీఎస్ సి 2021 డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఒడిశా మీరు తీసుకునే ప్రతి పరీక్ష, మీరు గడిపే ప్రతిరోజు మీ భవిష్యత్తును తీర్చిదిద్దే సాధనాలే. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గిరి ప్రసాద్, ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి, అల్యూమిని ఆర్డినేటర్ డాక్టర్ ఎం. సాంబయ్య, సెలెస్టియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె. రవీంద్రారెడ్డి, అధ్యాపక, అధ్యాపకేత్ర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకాపా, టిడిపి కూటమి పార్టీలు దొందూ దొందే

### రాష్ట్రానికి దాపురించిన రాహుకేతువులు : డాక్టర్ ఎన్ తులసి రెడ్డి



**కడప, మేజర్‌న్యూస్ :** ఆదివారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయం "ఇందిరా భవన్" లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు, వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మధ్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేసి వెళ్లి పోయింది. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది చంద్ర బాబు ప్రభుత్వం పని తీరు. మండలానికి నాలుగు మద్యం షాపులు నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయింది. పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయి. అప్పుల విషయం లో కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది. బాదుడు కార్యక్రమం భారీగా సాగుతోంది.సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం మోపింది. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు.యువతను నమ్మించి మోసగించడం జరిగింది. తల్లికి వందనం పథకం తల్లికి మోసం పథకంగా తయారయింది. అన్న దాత సుఖీభవ పథకం అన్న దాత దుఃఖీ భవ పథకం గా తయారయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. ఆడ బిడ్డ నిధి అడ్రస్ లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు,50 ఏళ్లకే పెన్షన్ హామీ మరచిపోయింది. వైద్య విద్యను అమ్మకానికి పెట్టింది.ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్య విద్యను లేకుండా చేసింది.రాష్ట్ర సచివాలయం విషయంలో డబ్బు దురినియోగం జరుగుతోంది. కేవలం రూ. 616 కోట్లతో తెలంగాణా రాష్ట్ర సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించారు.కానీ ఆంధ్ర ప్రదేశ్ తాత్కాలిక సచివాలయానికి రు.1151 కోట్లు ఖర్చు చేశారు.మళ్ళీ రు 4689 కోట్లు అప్పు తెచ్చి నిర్మిస్తున్నారు.2015 అక్టోబర్ 22న ప్రధాని మోడీ రాజధాని అమరావతికి శంఖు స్థాపన చేశారు.మళ్ళీ 2025 మే 2న శంఖు స్థాపన చేయబోతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రం లో వ్యవసాయం పండుగ కావాలన్నా, మహిళలు మహారానులు కావాలన్నా,కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం రావాలన్నా,రాయలసీమకు,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ రావాలన్నా,సంజీవిని లాంటి ప్రత్యేక హెూదా రావాలన్నా గ్రాండ్ ఓల్డ్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని తులసి రెడ్డి అన్నారు.జిల్లా కమిటీ నాయకులకు తులసి రెడ్డి సన్మానం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, కార్యదర్శి భవన్ ఏకాదశి రెడ్డి లను తులసి రెడ్డి సన్మానించారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక :** కడప నగరంలోని 36వ డివిజన్ (ఖలీల్ నగర్) నుండి అమానుల్లా ఖాన్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# రైల్వే రన్నింగ్ రూమ్ ఆకస్మిక తనిఖీ చేసిన రైల్వే ఏడిఆర్ఎం సుధాకర్



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** రైల్వే రన్నింగ్ రూమ్ ను అధికారులతో కలిసి పరిశీలించిన రైల్వే ఏడిఆర్ఎం సుధాకర్ రైల్వే లోకో పైలట్ అండ్ గాడ్స్ ఎనిమిది గంటల ప్రయాణం చేసి ఎటువంటి ఒత్తిడి కి లోను కాకుండా ఇక్కడ వారు విశ్రాంతి తీసుకోవడమే దీని ప్రధాన కారణంమొదటగా 2022వ సంవత్సరంలో తొంబైఏడు లక్షలతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించామని ఇప్పుడు ఫస్ట్ ఫ్లోర్ కోటి ముపై ఏడు లక్షలతో మహిళలకు పురుషులకు వేరువేరుగా అన్ని వసతులతో విశ్రాంతి గది నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇక్కడ అన్ని సౌకర్యాలతో విశ్రాంతి యోగా లైబ్రరీ లోకో పైలెట్లకు అవగాహన కోసం సూచనలు ఇచ్చే ప్రత్యేక రూమ్ అన్ని రకాల సౌకర్యాలు వారికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అరవై లక్షల రూపాయలతో ఎర్రగుంట్ల లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి జూన్ కల్లా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం సుధాకర్‌తో పాటు సీనియర్ డి ఇఇ వీరయ్య, చీఫ్ క్రూప్ కంట్రోలర్ సిద్దు సాహెబ్ ఎడిఇయన్ రాధాకృష్ణ ఆర్పిఎఫ్ సిఐ శ్రీనివాసులు చీఫ్ లోకో ఇన్స్పెక్టర్ బాబాజాన్, మధుసూదన్, వి ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాబు నిండు నూరేళ్లు జీవించాలి

### టిడిపి మండల కన్వీనర్ ఎస్.పి.జి.ఆర్.



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పెండ్లిమర్రి గ్రామంలో తెలుగు తమ్ముళ్లు భారీ కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఎస్.పి.జి.ఆర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాబు ఉండటం ప్రజలు చేసుకున్న అదృష్టమని దేశంలోనే పేరెన్నిక గన్న హేమాహేమీలలో ఒకరుగా ప్రసిద్ధి చెందిన బాబు నిత్య యవ్వనంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఆ భగవంతుడు ఆయనకు కల్పించాలని పేర్కొన్నారు.. ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న బాబుకు కలియుగ దైవం దీర్ఘాయుష్షు ప్రసాదించాలి

### పార్టీ కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

### పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి




**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, బిజెపి నాయకుడు శశిభూషణ్ రెడ్డి అధ్యక్షతన తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా 75 కేజీల కేకును తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో బీటెక్ రవి చేతులమీదుగా కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మద్దూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడుకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దీర్ఘాయుష్షు ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటూ మరోసారి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, చంద్రబాబు నాయుడుకు వంద సంవత్సరాలు పూర్తి కావాలి అంటే ఇంకా 25 సంవత్సరాలు కాలం మిగిలి ఉందని, 2040 వరకు తెలుగు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండేందుకు దేవదేవుడు ఆయురారోగ్యాలతో ఆశీర్వచనాలు అందించాలని, అదేవిధంగా రాష్ట్ర భవిష్యత్తు ఒక చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని, రాష్ట్రం సుభీక్షంగా ఉండాలంటే ప్రజల ఇప్పుడు ఇస్తున్నటువంటి ఆధార అభిమానం సహకారంతో చంద్రబాబు నాయుడుకు దేవదేవుడు దీర్ఘాయుష్షు ప్రసాదించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజలకు సేవలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాడని, అంతేకాకుండా తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తను గుర్తుంచుకొని వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నటువంటి వ్యక్తి ఏకైక వ్యక్తి చంద్రబాబును అని అన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ తెలుగు శ్రేణులు తమ్ముళ్లు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం

## పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామచంద్ర మూర్తి చేతుల మీదుగా ప్రతిష్ఠితమైన రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారికి ఆలయ ఈఓ శ్రీధర్, పాలకమండలి ఛైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలకమండలి, ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10వ రోజు ఆదివారం వైభవంగా గంగా రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం నుండి రామేశ్వరం పుర వీధుల గుండా మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటం, వేషధారులతో గ్రామోత్సవం సాగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, స్థానికులు రథోత్సవంలో పాల్గొని కాయ, కర్పూరం సమర్పించి పూజించారు. ఆలయంలో అన్న ప్రసా దం ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి, మాజీ టీటీడీ మెంబెర్ మారుతి ప్రసాద్ రావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు మునిరెడ్డి, 28వ వార్డు కౌన్సిలర్ వంశీ,ట పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా రాత్రి 7 గంటలకు దేవస్థానం నందు కూచిపూడి నృత్యం ,కోలాటం భక్తులను ఎంతగానో అలరించాయి.

# ఘనంగా సిఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సిఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో 75 కేజీల కేక్ ను ఏర్పాటు చేశారు. దీంతో తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డిలు కేక్ కట్ చేసి టిడిపి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హై లెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు వయస్సు అనేది ఒక సంఖ్య మాత్రమేనని ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం నవ యవకుడికి గా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రధాతనైనా ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల, రైతులు, నిరుద్యోగుల, కార్మికుల ప్రయోజనాల కోసం సిఎం చంద్రబాబు అనేక పథకాలతో పాటు పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు ప్రజా మేధావి అన్నారు. వంద సంవత్సరాలు జీవించాలని ప్రతి ఒక్కరూ చంద్రబాబును ఆశ్వీరదించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, రామగంగిరెడ్డి, వేమ కుమార్, మహమ్మద్, పీరా సాహెబ్, వీరభద్ర, డక్కా రమేష్, అల్లాబకష్, బిజెపి నాయకులు సుష్మాతో పాటు పలువురు టిడిపి నేతలు భారీ సంఖ్యలో హాజరుయారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజలకు భరోసా

**కడప క్రైం - మేజర్ న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి



**కడప, మేజర్‌న్యూస్ :** అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగార విషయంగా తాను వ్యవహరించిన తీరుపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా కడపలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగార విషయంగా తాను వ్యవహారించిన తీరు తప్పయితే తాను రాజకీయాల నుంచి వైదొలగుతానన్నారు. ఒకవేళ సిమెంట్ కర్మాగారం వారిది తప్పైతే ఏమి చేయాలే వారే చెప్పాలన్నారు. సిమెంటు కర్మాగార యాజమాన్యం మొత్తం వైకాపా వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. సిమెంటు కర్మాగారాల యాజమాన్యాలు స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చిన తర్వాతనే బయటి వారికి ప్రాధాన్యత ఇవ్వావని, ఈ విషయంపై తాను పోరాడుతున్నానే తప్ప మరే ఆలోచనలు లేదన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే సిమెంట్ కర్మాగార యాజమాన్యాలపై పోరాటం చేస్తున్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఇలాంటి భయాలకు భయపడే ప్రసక్తే లేదని, తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానన్నారు. తాను తప్పు చేస్తే ఎలాంటి విచారణకైనా సిద్దమని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ తన పాలనా తీరుతో విశ్వగురువుగా మారారన్నారు. ఇక రాష్ట్రంలోని పోలవరం, అమరావతి, వైజాగ్ స్టీల్‌ప్లాంటు, మన కొప్పర్తి, టూరిజంకు అధిక నిధులు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ శివ నాయక్, బిజెపి మహిళ నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# కడపలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

## భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే మాధవి

## సంబరాల్లో మునిగితేలిన నాయకులు, కార్యకర్తలు



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవాన్ని కడపలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా పండుగలా జరుపుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఆ పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, బాలిశెట్టి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 75 కేజీల భారీ కేకును ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డిలు కట్ కట్ చేసి అధినేత చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో 16 వేల కోట్ల లోటు లో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని లోటు నుండి అధిగమించే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందని గ్రహించి ఆయనకు ప్రజలు పట్టం కట్టారని వారు గుర్తు చేశారు. విభజన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పాలన సాగిస్తూ, ప్రజలకు సుపరిపాలన అందించారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ విభజన కన్నా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని అన్నారు. తిరిగి చంద్రబాబుకు అధికారం కట్టబెట్టారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండడం మన అదృష్టమని అన్నారు. 30 ఏళ్ల టిడిపి అధ్యక్షుడిగా, దేశ రాజకీయాల్లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి పదవుల ఎంపికలో కీలకంగా చంద్రబాబు వ్యవహరించారని చెప్పారు. విజన్ 20 20 సంపద సృష్టికర్తగా, భవిష్యత్తు తరాలకు జీవన ప్రమాణాలు ఏ విధంగా ఉండాలో విజన్ చేసి చెరగని ముద్ర వేసుకున్న చరిత్ర ఆయనదని అన్నారు. టిడిపి కార్యకర్త నుండి పొలిట్ బ్యూరో సభ్యుడిగా, ప్రతిపక్షంలో ఉండగా అధినేత నుండి నేను ఎన్నో నేర్చుకున్నానని శ్రీనివాసరెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆయన వద్ద పనిచేయడం పూర్వజన్మ సుకృతమే అన్నారు.

# దేశం గర్వించదగ్గ నేత చంద్రబాబు నాయుడు

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** దేశం గర్వించదగ్గ నేత మన ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు అని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కొనియాడారు . చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కాజీపేట సాయిబాబా ఆలయం దగ్గర తెదేపా నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా పుట్ట సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుల్లో చంద్రబాబు నాయుడు అగ్రస్థానంలో ఉంటారని, ఉత్తమ నాయకత్వం ఆయన ప్రత్యేకత అనీ , ప్రజారంజక పాలనలో సమకాలీన దేశ నాయకులందరికీ ఆయన ఆదర్శమనీ కొనియాడారు. చంద్రబాబు నాయుడు ఆంధ్ర అభివృద్ధికి కఠోరశ్రమ తో శ్రమిస్తూ , పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేస్తూ, అభివృద్ధికి మరో పేరు గా నిలిచారని అలాంటి గొప్ప నేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఖాజీపేట మండలం తెదేపా మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ బొగ్గుల చంద్ర ఓబుల్ రెడ్డి , రెడ్డెం రవీంద్రారెడ్డి దుంపలగట్టు,ఎంపీటీసీ చంద్రభాస్కర్ రెడ్డి , తెదేపా నాయకులు నాగశివారెడ్డి, భూమాయపల్లి సర్పంచ్ సుబ్బయ్య ,ముత్తులూరపాడు బాబు మరియు పెద్ద ఎత్తున తెదేపా నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



కాశినాయన, మేజర్‌న్యూస్ : శ్రీ అవధూత కాశినాయన మండలంలోని వరికుంట్ల కస్తూరిబా బాలికల పాఠశాల నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టిడిపి నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల తో కలసి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ హాజరయ్యారు. విద్యార్థులతో కలసి ఏ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.. గత వారంలో పాఠశాల భవనాల శంకుస్థాపనకు వచ్చినటువంటి ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డిని పాఠశాల ప్రిన్సిపల్ రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని కావున తమరు ఇన్వెటర్ ఏర్పాటు చేయాలని కోరడంతో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు సందర్భంగా ఇన్వెటర్ అందించడం జరిగిందిదన్నారు. రాష్ట్ర అభివృద్ధి సారథి సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను విద్యార్థులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువ నాయకుడు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో కస్తూరిబా పాఠశాలలో దాదాపు రూ. 2 కోట్ల నిధులతో భవనాలను మంజూరు చేశామన్నారు.. గత 5 సంవత్సరాల్లో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి సొంత గ్రామమైనటువంటి వరికుంట్లకు ఏమి చేశారని ప్రశ్నించారు.. మంత్రి నారా లోకేష్ గారు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాల కన్న దీటుగా ఉండాలనే సంకల్పంతో పాఠశాలలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళుతున్నాడు అన్నారు.. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి మండల నాయకులు రాజారెడ్డి, బంగారు గురువు రెడ్డి పొలిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, సీతా వెంకటసుబ్బయ్య, గురివిరెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూసార పరీక్ష చేయించడం వల్ల రైతులకు కలిగే లాభాలు



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఇప్పట్ల రైతు భరోసా కేంద్రంలోని ఏఈఓ హరిశిల్ప ఇప్పట్ల సచివాలయ పరిధిలోని ఇప్పట్ల గ్రామం మరియు అంబకపల్లె గ్రామాలలో రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి హరిశిల్ప సూచించారు,దీనిలో భాగంగా అంబకపల్లి గ్రామంలో భూసార పరీక్ష నిమిత్తం మట్టినమూనాలను సేకరించడం జరిగింది,మిగిలిన అన్ని గ్రామాలలో మట్టి సేకరణ జరుపుతామని, కావున ఆశక్తి గల రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని కోరారు, భూసార పరీక్ష చేయించుకోవడం వల్ల భూమిలో ఎక్కువ శాతం ఏ పోషకాలు ఉన్నాయి. తెలుసుకొని ఏ పోషకాలు తక్కువ ఉంటే ఆ పోషకాలు వాడడం వల్ల అధి క దిగుబడులు పెంచుకోవచ్చని భూముల్లో ఉన్న పోషకాలు తక్కువ వేసుకొని రైతులు ఖర్చు తగ్గించుకోవచ్చని ఆమె రైతులకు వివరించారు. భూసార పరీక్షలు చేయించుకొనాలి అనే రైతులు తమ వెంట భూమి పాస్ బుక్ ఆధార్ మొబైల్ నంబర్ వెంట తీసుకొని రావాలని ఆమె రైతులకు వివరించారు.

# రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు

## ఘనంగాచంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా బద్వేల్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు చెరుకూరి రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అనాథ ఆశ్రమాలకు మరియు వృద్ధఆశ్రమాలకు సుమారుగా 100 ప్యాకెట్లు బియ్యం, మరియు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చెరుకూరి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా ఒక యువకుని వలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. దేవుని ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండి రాష్ట్రం అన్ని విధాల పురోభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం జనసేన పిఓసి నాయకులు బసవి రమేష్ , బద్వేల్ జడ్పిటిసి జయరాం రెడ్డి, తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు కొంకుల రాంబాబు, కల్లూరు నాగిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సత్యం, బాలకృష్ణ , జనసేన మండల నాయకులు, చంద్ర, పొత్తపిమనోహర్, సురేంద్ర, బద్వేల్ నియోజకవర్గం సిఆర్‌కె టీం యూత్ భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు చంద్రబాబు

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి జాతీయ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమలాపురం ఎమ్మెల్యే ముందుగా టిడిపి నాయకులు కార్యకర్తల ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసరు, అనంతరం నగర పంచాయతీ పరిధిలోని క్షేత్రాలయం నందు అన్నదాన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విద్యార్థులంతా కలిసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు, రోగులకు బెడ్లు పండ్లు పంపిణీ చేశారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ నవ్యాంధ్రప్రదేశ్ దేశంలోనే ఓ మంచి స్థానంలో నిలబెట్టాలని ఎక్కువ సమయం ప్రజా పాలనకే కేటాయించి నిత్యం అధికారులతో సమావేశాలు నిర్వహించి జరుగుతున్న అభివృద్ధి గురించి అడిగి తెలుసుకుని ఎక్కడైనా ఏమైనా ఇబ్బంది ఎదురైతే రాష్ట్ర అభివృద్ధి కోసం వాటన్నిటిని భరించి ముందుకు సాగాలని అంతే తప్ప అభివృద్ధిలో కుంటూ పడితే ఓర్చుకునే పరిస్థితి లేదని ఎమ్మెల్యేలు క్యాబినెట్ మంత్రులకు కూడా ఆయన సూచించారు. కొప్పర్తిని ఇండస్ట్రియల్ అబ్‌గా రాష్ట్రంలోనే ఒక స్థానంలో తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ లు సహకరిస్తున్నారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇంది రెడ్డి వేణుగోపాల్ రెడ్డి టిడిపి జిల్లా మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్బాషా వాసుదేవరెడ్డి రాఘవరెడ్డి దివాకర్ రెడ్డి కంకర సుబ్బారెడ్డి మల్లేష్ రాయల్ ధర్మారెడ్డి మస్తానయ్య శంకర్ యాదవ్ శంకర్ రెడ్డి గండి నారాయణ రాజారెడ్డి దాది రామయ్య చిన్న సుబ్బారెడ్డి మల్లికార్జున శెట్టి సీమోన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు..

# వై.వీ.యూ స్నాతకోత్సవం నోటిఫికేషన్



**వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగివేమన విశ్వవిద్యాలయ 11,12,13,14వ స్నాతకోత్సవాలను (కాన్వకేషన్స్ ) జూన్/ జులై నెలల్లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కేఎస్వీ కృష్ణారావు వెల్లడించారు. ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు స్నాతకోత్సవాలను నిర్వహించేందుకు తాజాగా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం నోటిఫికేషన్ కోసం వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు. గతేడాది ఏప్రిల్, 2024లో షెడ్యూల్ చేసిన 11, 12, 13వ స్నాతకోత్సవ నిర్వహణ అనివార్య కారణాల వలన జాప్యం జరిగిన విషయం తెలిసిందేనన్నారు.

# ఈస్టర్ పండుగ సందర్భంగా ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు




**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని క్రైస్తవులు ఈస్టర్ పండుగ పర్వదినాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు . క్రీస్తు ప్రభువు మానవాళి మనుగడకు శుభ శుక్రవారం నాడు సిలువ వేయబడి సిలువపై మరణించి సమాధి చేయబడి తిరిగి మూడవ నాడు ఆదివారం మృత్యుంజయుడై సమాధి నుండి విజయం సాధించాడని విచారణ గురువు ఫాదర్ కొత్తపల్లి మనోహర్ పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కలసపాడులో ఆర్ సి ఎం చర్చి ప్రాంగణంలో క్రైస్తవులు అత్యంత ఘనంగా ఈస్టర్ పండుగను జరుపుకున్నారు అదేవిధంగా కలసపాడు విచారణ పరిధిలోని ఫుల్లారెడ్డిపల్లి చెన్నుపల్లె సింగరాయపల్లె రెడ్డి పల్లె తెల్లపాడు మహబూబ్నగర్ మామిళ్ళ పల్లె మహానంది పల్లె హృదయ పేట కొండపేట రామాపురం పలు గ్రామాల చర్చిలో కతోలికులు క్రీస్తు పునరుత్థాన దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు మండలంలోని క్రైస్తవులు ఈస్టర్ పండుగను క్రీస్తు పునరుత్థాన దినోత్సవంగా ఘనంగా జరుపుకున్నారు.ముఖ్య అతిథిగా ఫాదర్ సగిలి కరుణాకర్‌టఎస్‌జె పాల్గొన్నారు.

# యన్‌జివో ఉద్యోగులకు త్వరలో ఇంటి స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తాం



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎన్జీవోస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కడపలో సర్వ సభ సమావేశం జరిగింది అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది.ముఖ్య అతిధిలుగా ఏపీ ఎన్జిజివో అధ్యక్షులు బి శ్రీనివాసులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవి కుమార్ వచ్చారు. సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ జమా ఖర్చులు, తెలియజేసారు సొసైటీ కి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ డైరెక్టర్స్ అందరూ సహోకరించాలని అభివృద్ధి కి తోడుపడాలని, స్థలం రాని మిగిలిన సభ్యులు కు రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యా సాగర్ గార్ల సహోకారంతో ఖచ్చితంగా స్థలం సాధింస్తమన్నారు, సొసైటీ పాలక వర్గ డైరెక్టర్స్ ఉమ్మడి కడప జిల్లా లోని తాలూకా అధ్యక్షలు, కార్యదర్శులు, మాజీ జిల్లా అధ్యక్షలు ఎస్ మునెయ్య, పెన్నసినోర్ల అధ్యక్షలు రామమూర్తి నాయుడు మరియు రిటైర్డ్ ఉద్యోగులు, సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.